
ప్రజాశక్తి
ఆదివారం 6 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





## నేడు నారా లోకేష్ రాక

### రెండు రోజులు ఇక్కడే ..



నారా లోకేష్

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి., రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు, రేపు జిల్లాలో పర్యటించనున్నారు. అధికారిక కార్యక్రమాలతోపాటు, పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ పాల్గొన నున్నారు. నేడు సాయంత్రం హైదరాబాద్ నివాసం నుంచి బయలుదేరి తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన నగరంలోని అనిల్ గార్డెన్‌కు చేరుకుంటారు. అక్కడే ప్రత్యేక వాహనంలో బస చేస్తారు. సోమవారం ఉదయం 8.50 గంటలకు అనిల్ గార్డెన్ నుంచి బయలుదేరి విఆర్ హైస్కూల్ చేరుకుంటారు. 9 నుంచి 10.30 గంటలకు ఆదునీకరించిన విఆర్ పాఠశాలను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి అనిల్ గార్డెన్ చేరుకొని పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అక్కడ నుంచి విపిఆర్ నివాసానికి వెళతారు. 4 గంటలకు బారా షాహీద్ దర్గాను సందర్శిస్తారు. 7.45 గంటలకు తిరుపతి వెళ్లి అక్కడ నుంచి విమానంలో బయలుదేరి వెళతారు.

# బారా షాహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీక

**మతం పేరుతో విద్వేషాలు సాగుతోన్న నేటి తరుణంగా కులం...మతం...ప్రాంతం...తేడాలు లేవంటూ తామంతా ఒక్కటే అనేలా నెల్లూరు బారాషాహీద్ దర్గాలో రొట్టెల పండుగ జరుగుతోంది. ప్రతేడాది మొహర్రం సమయంలో ప్రారంభం కానున్న ఈ పండుగను 2016లో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గర్తించింది. దేశ, విదేశాల నుంచి యాత్రికులు ఈ పండుగకు హాజరవుతారు. నేటి నుంచి ఐదు రోజుల పాటు జరిగే పండుగకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. లక్షల్లో వస్తే యాత్రికుల కోసం ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. హిందు, ముస్లిం.. బాయ్ బాయ్ అనేలా ఈ పండుగ సాగడం ప్రత్యేకం. ముస్లిం పండుగని చెప్పినా అదే స్థాయిలో ఇతర కులాలు, మతాలు యాత్రికులు ఇక్కడకు రావడం ప్రత్యేకంగా చెప్పొచ్చు...**

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

బారా షాహీద్ దర్గాకు సుమారు 400 సంవత్సరాల చరిత్ర ఉందని రికార్డు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో అప్పటి రాజుల మధ్య యుద్ధం జరిగే సమయంలో వీరులు ఇక్కడ సమీపంలోని కొడవలూరు వద్దకు వచ్చారు. అక్కడ జరిగిన యుద్ధంలో 12 మంది మృతి చెందినట్లు చరిత్ర చెబుతోంది. అక్కడ నుంచి గుర్రాలపై 12 మృతదేహాలు నెల్లూరు చెరువు వద్దకు చేరుకున్నాయి.. ఆరోజు రాత్రి అప్పటి రాజమాత కలలో 12 మంది యుద్ధవీరుల మృతదేహాలు నెల్లూరు చెరువు వద్ద ఉన్నాయని, వారికి సమాధి చేసి, గౌరవిస్తే మీ కోర్కెలు తీరుతాయని చెప్పినట్లు కథలు కథలుగా చెబుతారు. ఉదయం వెళ్లి చూడగా 12 మృతదేహాలు తలలు లేకుండా కేవలం మొండాలు మాత్రమే దర్శనమిచ్చాయి. అక్కడే వారిని సమాధి చేశారు. దానికి బారా (12) షాహీద్ దర్గాగా నామకరణం చేశారు. నెల్లూరు చెరువును స్వర్ణాలచెరువుగా మార్పు చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ వారిని దైవంలా కొలుస్తున్నారు.

**నేటి నుంచి రొట్టెల పండుగ -యాత్రికుల సందడి ప్రారంభం**



కొన్నేళ్లు ఇక్కడ రొట్టెల పండుగ నిర్వహిస్తున్నారు. ఇక్కడ స్వర్ణాల చెరువులో స్నానం చేసి, కోర్కెలు కోరుకొని రొట్టెలు వదిలితే వారు అనుకున్నది నెరవేరుతాయని నమ్ముతారు. ఇలా ఇది ప్రాచుర్యం పొందడంతో ప్రతేడాది యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్, దుబాయి దేశాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, ఏపి, తెలంగాణాతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల నుంచి ఇక్కడకు యాత్రికులు వస్తారు. ప్రతేడాది 20 నుంచి 30 లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా. రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాష్ట్ర పండుగా ప్రకటించింది.

**రొట్టెల పండుగకు సర్వం సిద్ధం...**నేటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 10 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి యాత్రికులు తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 6వ తేదీ సంధల్ మాల్, 7న గంధ మహోత్సవం, 8న రొట్టెల పండుగ, 9న తహలీల్ ఫాతేహా, 10న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్‌పి కృష్ణ తేజ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

**భారీ భద్రతా ఏర్పాట్లు** :లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్లతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, 24 పార్కింగ్ ప్రదేశాల్లో 70 సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 12 ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ఇ విజయన్ తెలిపారు. 25 మంది సిబ్బందితో షిఫ్ట్ ల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువు లో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. దాదాపు 30 మంది సిబ్బంది, షిఫ్ట్ కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ల తో 3 షిఫ్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. అదేవిధంగా 3 మరబోట్లతో చెరువు లోని నీటిని ఎప్పటికప్పుడు సైకిలింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంచారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 132 మంది అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు.

### రొట్టెల పండుగకు సర్వం సిద్ధం : కలెక్టర్

బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధం చేశామని, విధులు కేటాయించిన సిబ్బంది అందరూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. శనివారం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లను కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్, కమిషనర్ నందన్ పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.డిఎస్‌పి సింధు ప్రియ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

# రైతు సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం..

### -అదానికి సంపదను దోచిపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### -విదేశాల పంట దిగుమతులను వ్యతిరేకించాలి
### -ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అమ్రరామ్

**ప్రజాశక్తి-నెల్లూరు నగరం**

దేశవ్యాప్తంగా రైతు సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరిం చకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తామని, ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అమ్రరామ్ హెచ్చరించారు. కార్పొరేటీకరణ, వ్యవసాయంపై ప్రభావం అనే అంశంపై స్థానిక టౌన్ హాల్‌లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్త అమ్రరామ్ మాట్లాడుతూ దేశంలో రైతుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ఉద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉద్యోగులకు పలు రాష్ట్రాలలో పని గంటలను పెంచి వాళ్ల శ్రమను, బిజెపి ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. విద్యా వ్యవస్థ, వైద్యం సామాన్యులకు అందని రీతిలో ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ విధానాలతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో రైతులకు లబ్ధి చేకూరు తుందని, పలు చట్టాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయిందని గుర్తు చేశారు. ఆ చట్టాలను ఉపసంహరించుకునేలా తాము రైతుల పక్షాన ఉద్యమించామని తెలిపారు.




సదస్సులో మాట్లాడుతున్న అమ్రరామ్

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది రైతులు గిట్టుబాటు ధర లేక, తదితర సమస్యలతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వంటి దేశాలైన దేశ అధ్యక్షులతో రైతుల పండించే పంటలను, మన దేశానికి దిగుమతులు చేసుకునే ఒప్పందాలు త్వరలో కుదుర్చు కోనున్నారని తెలిపారు. ఆ ఒప్పందాలతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న పంటలను సైతం తక్కువ ధరలకు దిగుమతులు చేయించుకొని, దేశంలో విక్రయించనున్నారని తెలిపారు. ఇటువంటి విధానాలను వ్యతిరేకించేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. . రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యకాస.జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సునీత, గంగపట్నం రమణయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, ఎం.గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి 'కాకర్ల' పరామర్శ

**ప్రజాశక్తి - లింగసముద్రం :** ఇటీవల హత్యకు గురైన మండల తెలుగు యువత నాయకులు తోపూరి రమేష్ తండ్రి తోపూరి నరసింహ చిత్రపటానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పూలమాలవేసి నివాళు లర్పించారు.శనివారం సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాల వారి పాలెం గ్రామంలోని రమేష్ ఇంటికి వచ్చిన కాకర్ల సురేష్ రమేష్ ని ఆయన భార్య అనూషని, ఇతర,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ధైర్యంగా ఉండాలని చెప్పారు. టిడిపి మాజీ మండల అధ్యక్షులు వేముల గోపాలరావు,కొండాపురంమాజీ జడ్పిటిసి దామ మహేష్,విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి, కండే మాలకొండయ్య, దామా శివ బాబు,చాగంటి కృష్ణ,జంపాల శివప్రసాద్,గనకనపల్లి బాలనారాయణ,షేక్ పరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

## కొనసాగుతున్న 'ఇంటింటికి టిడిపి'

**ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్**

సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో గుడ్లూరు మండలంలోని పాజర్ల గ్రామపంచాయతీలో ఇంటింటి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మడిపోలు హరిబాబు, క్లస్టర్ ఇంచార్జిలు చిత్తారి మల్లికార్జున, ఉమ్మినేని సుబ్బారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి ఉన్నారు.

**కందుకూరు :** కందుకూరు నియోజకవర్గంలో అన్ని మండల, గ్రామ, వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారి ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం నిర్వహించారు.నియోజకవర్గ అన్ని మండల నాయకులు క్లస్టర్, యూనిట్, గ్రామ వార్డు పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ బూత్ గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న 'చలో విజయవాడ'

**ప్రజాశక్తి-నెల్లూరు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌కెజి నుంచి పీజీ వరకు విద్యార్థులలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు, దీనిని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు కార్యదర్శి ఎస్ కే.షారుక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక విఆర్‌షి సెంటర్‌లో చలో విజయవాడకు సంబంధించినటువంటి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆసిర్, ఖాదర్ మస్తాన్, నగర సభ్యులు హర్ష నవీన్, వంశీ, సుల్తాన్ ఉన్నారు.

## పెట్రోల్ బంకు నిర్మాణ పనులు నిలిపివేత

**ప్రజాశక్తి-కందుకూరు**

కందుకూరు తహాశీల్దార్ కార్యాలయంలో వేకువ ఝామునే ముగ్గు పోసి గుంతలు తీసి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నిర్మాణన్ని ప్రారంభించారు. ఈ విషయాన్నీ విదేశాల్లో తన పిల్లల దగ్గర ఉన్న స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు అభివద్ధి మండలి తరపున తెలిపారు. ఆయన తాను మాట్లాడుతాను అని చెప్పారు.కేవలం అరగంటలోనే ఎంఎల్ఎ నాగేశ్వరరావు ఫోను చేసి పని ఆపారని వెళ్లి చూడండి అని స్వయంగా చెప్పారు. .వేగంగా స్పందించి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు ప్రజల తరపున కందుకూరు నియోజకవర్గ అభివద్ధి మండలి తరపున హదయ పూర్వక కతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు కందుకూరు మాజీ ఎంయల్ఎ డాక్టర్. దివి. శివరాం,పాలేటి. కోటేశ్వరరావు, తోకల. వెంకటేశ్వర్లు తెలిపారు.

## సర్వే పూర్తి చేయాలి : కమిషనర్

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :**నగర పాలక సంస్థ పరిధిలో టాక్స్ రివిజన్ సర్వేని అన్ని డివిజన్లలో త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూ సెక్షన్ సిబ్బందితో సమీక్షను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వేను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు..

### దాడులు చేసి నిర్వాహకులను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరులో నకిలీ మద్యం తయారీ కేంద్రంపై కందుకూరు ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు గుడ్లూరుకు చెందిన ఉప్పలపాటి వీరాంజనేయ రాజు తన ఇంట్లోనే నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేసి బెల్ట్ షాపులకి సరఫరా చేసి జేబులు నింపుకుంటున్నట్లు సమాచారం అందడంతో అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. గుడ్లూరులోని ఉన్న గ్రంథాలయం ఎదురుగా ఉన్న వీధిలో ఓ గహంలో నకిలీ మద్యం తయారీ కోసం ఏర్పాటు చేసిన మిషన్ యంత్రాలు ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు సుమారు 400 లీటర్లకు పైగా స్పిరిట్ స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నకిలీ మద్యం తయారీ మూడు పువ్వులు అర కాయలుగా రజిల్లుతున్నట్లు తెలియటంతో పోలీసులు విస్తు పోయారు. ఇటీవల నెల్లూరులో నకిలీ మద్యం తయారీ దారులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా గుడ్లూరు లో నకిలీ మద్యం తయారీ అవుతున్నట్లు వారికి సమాచారం వచ్చింది. దీంతో పకడ్బందీగా విజిలెన్స్ అధికారులు నకిలీ బ్రాంది సీసాలు తయారు చేస్తున్న కేంద్రంపై నేరుగా దాడులు చేశారు. ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బాంది షాపులో దొరికే మామూలు మద్యం సీసాలు కొనుగోలు చేసి నకిలీ మద్యం తయారు చేసి ఖాళీ బాటిళ్లకు నింపి సీలు వేసి బెల్ట్ షాపులకి సరఫరా చేస్తున్నట్లు విచారణలో తెలిసినట్లు పోలీసులు తెలిపారు. గుడ్లూరు మండలంలో పలు గ్రామాల లో ఉన్న బెల్ట్ షాపులకి ద్విచక్ర వాహనాల ద్వారా సరిపడా చేస్తున్నట్లు తెలిపారు. కేసుని నీరుగారిచేందుకు రాజకీయ నాయకులకు కొందరు పావులు కదుపుతున్నట్లు సమాచారం.



సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

# కరేడు భూసేకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

### వామపక్షాల నాయకుల డిమాండ్

**ప్రజాశక్తి-నెల్లూరు నగరం**

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం, కరేడు గ్రామ భూసేకరణ నిర్ణయాన్ని, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, వామపక్షాల పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అజయ్ కుమార్ మాట్లాడారు. కరేడు గ్రామంలో సుమారు 18 వేల మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అత్యధిక శాతం వేల ఎకరాల పంట పొలాల ద్వారా రైతులు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారులు, గిరిజనులు, బీసీలు, పల్లె కాపులు తదితర ప్రజలు వ్యవసాయం ద్వారానే జీవిస్తున్నారన్నారు. ఆ గ్రామంలో సుమారు 17, 18 అడుగుల లోతులో తాగునీరు లభిస్తుండడం అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు.ఉలవపాడు మామిడి పండ్లు, వరి, వేరుశనగ తదితర పంటలు అధిక దిగుబడులతో పండుతాయని తెలిపారు. కూత వేటు దూరంలో సముద్రం, నేషనల్ హైవే, చెరువు, తదితర వసతులతో ఆ గ్రామం విరాజిల్లుతోందని తెలి పారు. ఇటీవల ఇండోర్ సోల్ సోలార్ పరిశ్రమ ఆ గ్రామంలో ఏర్పాటు కోసం ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని తెలిపారు. ఆ నోటీసుల కారణంగా పంట పొలాలు, ప్రభు త్వం రైతులను నుండి లాక్కోవాలని కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో రైతుల వద్ద భూములు తీసుకున్నారన్నారు. ఆ భూముల్లో పరిశ్రమలు నిర్మించలేదని ఆరోపించారు. నూతనంగా ఈ గ్రామంలో భూముల సేకరణ చేసేందుకు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వం ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. బడా కంపెనీల యాజమాన్యం కోసం రైతుల కడుపు కొట్టి, భూములను తక్కువ ధరలకు ధారా దత్తం చేయడం ఏమిటన్నారు. ఇటీవల నోటీసులు ఆ గ్రామానికి ఇచ్చిన అనంతరం వామపక్షాల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించామని తెలిపారు. ఆ గ్రామ సభల్లో రైతులు, ఆ గ్రామాల ప్రజలు సోలార్ పరిశ్రమ ఏర్పాటు చేయకూడదని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. నిర్వహించిన సభల్లో ప్రజల, రైతుల ఆలోచనల అనుగుణంగా సోలార్ పరిశ్రమ ఏర్పాటు నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడుతూ కరేడు ప్రజలు, రైతులు నూటికి నూరు శాతం సోలార్ పరిశ్రమ వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజలు, రైతుల ఆలోచనలకు అనుగుణంగా భూసేకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, వ్యవసాయ కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు మాల్యాద్రి, పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్నవామపక్ష పార్టీల నాయకులు

# రామయ్య జీవితం స్ఫూర్తిదాయకం

### నారా భువనేశ్వరి



కంచర్ల రామయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నారా భువనేశ్వరి

**ప్రజాశక్తి-కందుకూరు**

డాక్టర్ కంచర్ల రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కొనియాడారు. జూన్ 19న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య మరణించారు. శనివారం దశదినకర్మ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. సంతాప సభలో కుప్పం నియోజకవర్గ వారు ఏర్పాటుచేసిన హరికథ గానామతం అందరినీ ఆకట్టుకుంది. కళాశాల ప్రాంగణంలో డాక్టర్ కంచర్ల రామయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో నారా భువనేశ్వరి పాల్గొని రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామయ్య జీవితానికి సంబంధించిన ఏ వి ని నారా భువనేశ్వరి వీక్షించారు. రామయ్య జీవితాన్ని గురించి కొన్ని విషయాలు వారి కుమారుడు శ్రీకాంత్ ను అడిగి ఆమె తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను, వారి సోదరుడు డాక్టర్ విజయ శ్రీనివాసరావు, రామయ్య సతీమణి ధనమ్మను ఆమెను పరామర్శించి ఓదార్చారు. భువనేశ్వరి మాట్లాడుతూ సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించి, వ్యాపారవేత్తగా, పాత్రికేయునిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రకాశం కాలేజీని స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను చేరువులోకి తీసుకొని వచ్చిన డాక్టర్ రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శమని నారా భువనేశ్వరి కొనియాడారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తన తండ్రి రామయ్య స్ఫూర్తితోనే తాము ఈ స్థాయిలో ఉన్నామని, తాము కష్టంలో ఉన్నప్పుడు అండగా ఉన్న కుప్పం ప్రజలకు, కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తమ మిత్రులకు ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. తాను, తన సోదరుడు తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నారా భువనేశ్వర్ కి శ్రీకాంత్ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విఎన్ విజయకుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, సినీ నటులు దిల్ రాజు, గిరిబాబు తనయుడు రవిబాబు, మాజీ శాసనసభ్యులు హరిబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికష్ణ, మాజీ ఎంపీపీలు పోటు పెదబాబు దంపతులు, చదరవాడ చంద్రశేఖర్, సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య,ఎస్ఎ గౌస్,సిపిఐ నాయకులు పి మాలకొండయ్య రామయ్యకు నివాళులర్పించారు.

**హాజరైన టిడిపి నాయకులు**

కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత,తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమం శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో జరగగా హాజరై రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కండ్రా మాల్యాద్రి, తల్లపనేని రవీంద్రబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, గొంది నర్సింగరావు, రావుల రవి, ఘట్టమనేని సుబ్బారావు, కోరుకొండ అంజిబాబు, మేడ మల్లికార్జున, ముప్పవరపు వేణు, మట్టిగుంట శ్రీను, బ్రహ్మయ్య ఉన్నారు.



కంచర్లరామయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

## వైద్య విజ్ఞానంపై సదస్సు

**ప్రజాశక్తి-నెల్లూరు :** నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 32వ ఎపి న్యూరో కాన్ సదస్సు అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని , తమ అనుభవాలను పంచుకొనేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని మంత్రి, డాక్టరు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం 32వ ఎపీ న్యూరో కాన్ సదస్సుకు రెండవ రోజు ముఖ్యఅతిథిగా పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి పొంగూరు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ పి నారాయణ మాట్లాడుతూ సౌత్ ఇండియాలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ న్యూరాలజీ వైద్యులు అందరూ విచ్చేసి వారి విజ్ఞానాన్ని పంచుకోవడం ఈ సదస్సులో జరుగుతుందని ఇందువలన రోగులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని ఇటువంటి సదస్సును నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం శరణి పొంగురు మాట్లాడుతూ ఈ సదస్సులో న్యూరాలజీలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాల గురించి పరికరాల గురించి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సుమారు 700 మందికి పైగా వైద్యులు పాల్గొంటున్నారని, 70 మందికి పైగా వక్తులు ప్రసంగిస్తారని తెలిపారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడారు.ఆసత్రి వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.




### 'మాలకొండ'లో ఎంఎల్ఎ ఆంజనేయులు పూజలు

**ప్రజాశక్తి - వలేటివారిపాలెం**

మండలంలోని మాలకొండ లక్ష్మీనరసిం హస్వామిని శనివారం వినుకొండ ఎంఎల్ఎ జివి ఆంజనేయులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ సకల మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉపఅర్చకులు గౌరీశంకర్. విక్కిరాల నరసింహ చార్యులు ఎంఎల్శ్రీ ఆంజనేయులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంఆయన్ను సత్కరం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆంజనేయులు మాట్లాడుతూ నరసింహస్వామి ఆలయ విశిష్టతను తెలుసుకుని ఇక్కడికి వచ్చినట్లు మాలకొండ ఆలయ ప్రకతి సౌందర్యం చాలా బాగుందని చెప్పారు. భక్తులకు అనుగుణంగా వసతులు కల్పించడంతో ఆలయ అధికారులను అభినందించారు. ఆలయ ప్రకతి సౌందర్యం దెబ్బతినకుండా అభివది చేయాలని తెలిపారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్, కందుకూరు రూరల్ ఎసీ బాలమహేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

### అసంఘటిత రంగ కార్మికులకు
## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-నెల్లూరు :** అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, జక్కా వెంకయ్య మెమోరియల్ హాల్ లో ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి పిడుగు మురళి సంతాప సభ నిర్వహించారు. ఈ సభా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మురళి ఆటో కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వారన్నారు. ఆటో కార్మికులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే అక్కడ మురళి ఉండేవారని, ఒక మంచి నాయకుడిగా ఎదుగుతున్న మురళి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. మురళి ఆశయ సాధనకు కార్మికులందరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ మురళి లాంటి మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమన్నారు. ఆటో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన మురళి ఆశయాలను రవాణా రంగ కార్మికులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మురళి కుటుంబ సభ్యులకు కార్మిక సంఘాల సహకారంతో రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. సిఐటియు నగర అధ్యక్షులు ఎ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, నగర, రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వరరావు, కె పెంచల నరసయ్య, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజా, సురేష్, ఆఫీస్ బేరర్స్ ఆర్ శ్రీనివాసులు, ఎం ప్రసాద్, పి సుధాకర్, ఆటో కార్మిక సంఘం నాయకులు రవీంద్ర, బాబురావు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మూలం రమేష్

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-కావలి** : కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ భవనంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4.30 గంటల వరకు ఉచిత గర్భకోశ, రొమ్ము క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐ.ఎం.ఎ. కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు గర్భకోశ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌పై వ్యాధి నిర్ధారణ, అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌కు సంబంధించిన రూ.నివేల విలువైన యూఎస్‌జి స్క్రీనింగ్, బ్రెస్ట్ స్క్రీనింగ్, పాప్ స్మెర్ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తామని వివరించారు. అనుభవజ్ఞులైన, నిపుణులైన క్యాన్సర్, గైనకాలజిస్ట్ లైన డాక్టర్లచే ఉచిత వ్యాధి పరీక్షలు చేస్తారన్నారు. గంటకు ఈ క్యాన్సర్ వ్యాధి వల్ల 8మంది చనిపోతున్నారని, కనుక ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకుని, వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

## 100 రోజులుగా 'అభ్యుదయ' చలివేంద్రం

**ప్రజాశక్తి-కావలి** : అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, పఠాన్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలోకావలి తుమ్మలపెంట రోడ్డులో మున్సిపల్ పాఠశాల ఎదురుగా చలివేంద్రం (కూలింగ్ వాటర్) ఏర్పాటు చేసి 100 రోజులైన శుభ సందర్భంగా శనివారం వివిధ స్వచ్ఛంద సంస్థల, నిర్వాహకులు, అతిథులు, శ్రేయోభిలాషులు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు, హర్ష ధ్వానాల మధ్య నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్, విగ్రహాలకు పుష్పమాలలను సమర్పించారు. తదుపరి మొక్కలను నాటారు. వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, మొహమ్మద్ సలీం బేగ్, మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్, ప్రసాద్ రావు, విశ్రాంత ఉప తహశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్,సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, జాగో సయ్యద్ జమీర్, బ్రైట్ టు హెల్ప్ ఎస్.రమేష్, రఫీ అహమ్మద్ ఎంపీజే, ఘంటసాల రామచంద్రయ్య, ప్రభయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు ముగింపు సభ

**ప్రజాశక్తి-కావలి** : జూన్ 14వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ ప్రకటనలో తెలిపారు. వాయినందన ప్రెస్ రోడ్డులోని శ్రీనివాసం కల్యాణ వేదికలో జరిగే ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు, జిల్లా చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, ఐఎంఎ, రోటరీ క్లబ్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం వంశీకృష్ణ అధ్యక్షత వహిస్తారని రవిప్రకాష్ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం, ఉత్తమ రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులకు సత్కారాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు పాల్గొనాలని రవిప్రకాష్ పిలుపు చేశారు.

## గాయపడిన వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : వరికుంటపాడులో రోడ్డు ప్రమాదంలో శుక్రవారం రాత్రి గాయపడ్డ వ్యక్తి మార్గం మధ్యలో మృతి చెందారు. పామూరు మండల స్వగ్రామమైన దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందుతున్న తాళ్ళూరి కృపానందం(22) అనే యువకుడు వరికుంటపాడు సమీపంలో ప్రమాదానికి గురైన సంఘటన విదితమే చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో బుచ్చిరెడ్డిపాలెం సమీపంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బిట్రగుంట రైల్వేస్టేషన్ రోడ్డు నిర్మాణం

**ప్రజాశక్తి-బిట్రగుంట** : నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే బిట్రగుంట రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణానికి రైల్వే అధికారులు పూనుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇబ్రహీంపేట నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు అధ్వాన పరిస్థితుల్లో ఉన్నప్పుడు రైల్వే అధికారులు ప్రధాన రహదారిని మూసివేసి, రైల్వే క్వార్టర్స్ రోడ్డును ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేశారు. ఇప్పుడున్న ఐఓడబ్ల్యూ అధికారి రాజేష్ ప్రత్యేక చొరవ వల్ల మళ్లీ బిట్రగుంట రైల్వే స్టేషన్ ప్రధాన రహదారిని నిర్మిస్తున్నారు. తొందర్లోనే నిర్మాణం పూర్తయి బిట్రగుంట రైల్వే స్టేషన్ కు ప్రజలకు రాకపోకలకు సులువుగా ఉంటుంది. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతుండడంపై బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్.నూరుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపేట నుండి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గాన్ని అలాగే బోగోలు రన్నింగ్ రూమ్ నుండి బిట్రగుంట రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంపై స్థానిక ఐఓడబ్ల్యు, ఎలక్ట్రికల్ శాఖలకు సంబంధించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా బిట్రగుంటకు ఆర్.ఓ.హెచ్ పరిశ్రమలు ఏర్పాటుకు అందరూ తెలిసిందేనని దానికి సంబంధించిన నిధులను రాబట్టేందుకు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి అడుగులు వేయాలని ఆయన కోరారు.

## 199 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి-కావలి** : కావలి సబ్ కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమ న్యాయం పొందవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎ.పి.పి. మృదుల కావలి న్యాయవాద సంఘ ప్రెసిడెంట్ కె.చక్రపాణి, బెంచ్ మెంబర్లుగా ఐ.సాయి ప్రసాద్, జె.శ్రీదేవి, కె.రాములను నియమించారు. లోక్అదాలత్‌లో న్యాయవాదులు జి.మాల్యాద్రి, కెసిడి, శివప్రసాద్ రెడ్డి, జగన్ మోహన్‌రావు, కలీం రోజ్దార్, జి.రాజేంద్ర వరప్రసాద్, మల్లికార్జున, ప్రసన్నకుమార్, మనోరమ, రాఘవ రావు, అరుణ, సూర్య, ఇతర జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, లోక్అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, వివిధ బ్యాంకు వారు, కక్షిదారులు విరివిగా పాల్గొన్నారు.

## రక్తదాతల ర్యాలీ, వీధి నాటికలు

**ప్రజాశక్తి-కావలి** : ప్రపంచ రక్తదాతల దినోత్సవాలు పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ కావలి ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. పాతూరు కమ్యూనిటీహాల్ సెంటర్ నుండి ఆర్‌డిఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ సభ్యులు, శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మార్గం మధ్యలో రోటరీ క్లబ్ భవనం, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, పొట్టి శ్రీరాములు బొమ్మ, ట్రంకు రోడ్డు సెంటర్ వద్ద శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు వీధి నాటికలు (ఫ్లాష్ మాబ్) నిర్వహించి రక్తదాన ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎ.వేమేష్ రెడ్డి, కార్యదర్శి రమేష్ రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 డిస్ట్రిక్ట్ కార్యదర్శి డాక్టర్ కె మాధవరెడ్డి, రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్ ప్రతినిధులు నెల్లూరు రవికుమార్, సుబ్బయ్య, సలీం బేగ్, గోపికృష్ణ, రవిప్రకాష్, హరినారాయణరెడ్డి,మధుసూదనరావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ.80వేలు వితరణ

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన 8పేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున రూ.80 వేలు శ్రీ నిత్య అన్నదాత సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి 8 కుటుంబాలను ప్రత్యేకంగా పరామర్శించి వారికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులున్నారు.

## ఎల్ఆర్‌పల్లిలో అన్నదానం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు పట్టణ పరిధిలోని ఎల్ఆర్ పల్లి చావిడి వద్ద మొహర్రం సందర్భంగా శనివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొహర్రం నిర్వాహక కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలుంటే తెలియజేయండి..

**ప్రజాశక్తి-బోగోలు** : బోగోలు మండల పరిధిలో విద్యుత్ కోతలు ఉంటే విద్యుత్ కోత సమయాన్ని తెలపాలని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ నిలిపివేసేముందు ప్రజలకు సమాచారం ఇవ్వాలని, లేకుండా విద్యుత్తును ఇష్టానుసారంగా నిలిపివేస్తే విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామస్తులతో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.

## అదుపు తప్పి బైక్ బోల్తా..

- ప్రమాదంలో ఒకరి మృతి..

**ప్రజాశక్తి-దుత్తలూరు** : వరికుంటపాడు మండలం రామాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో శుక్రవారం రాత్రి అదుపు తప్పి బైక్ బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన జబ్బ రవి, తాళ్లూరి కృపానందం గాయపడ్డారు. తాళ్లూరి కృపానందం (విన్ని) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బైక్ అదుపు తప్పడంతో లేక గుర్తు తెలియని వాహనం ఏమైనా ఢీ కొట్టిందా అనే విషయంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

# ఇండోసోలార్ ప్రాజెక్ట్ యజమానులు కరేడు నుంచి వెళ్లేంత వరకూ ఉద్యమం ఆపం..

### కరేడు గ్రామ నిర్వాసితుల సంఘం నాయకులు మిరియం శ్రీనివాసులు

**ప్రజాశక్తి-ఉలవపాడు**

షిరిడి సాయి ఇండోసోలార్ కంపెనీకి మా భూములు ఇవ్వం అంటూ కరేడు గ్రామంలో జరుగుతున్న ఈ పోరాటం శనివారం ప్రజాశక్తి నిర్వహించిన ఇంటర్వ్యూలో శ్రీనివాసులు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో ఓ పత్రికలో కరేడులో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకోసం భూమిని ప్రజల నుండి ప్రభుత్వం సేకరిస్తున్నట్లు ఒక కథనం వచ్చిందని, ఆ తర్వాతనే ఉద్యమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మొదటగా అలగాయపాలెంలో రైతులతో సమావేశం నిర్వహించి ఉద్యమ ప్రస్థానం ప్రారంభించామన్నారు. ఇంతలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 25న జిఒ నెంబర్ 43 జారీ చేస్తూ 8,400 ఎకరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్త వినగానే కరేడు రైతులు, కూలీలు, గిరిజనులు, మత్స్యకారులు, మహిళలు, యావత్తు పైన పిడుగు పడినట్లు అయిందన్నారు. ఏప్రిల్ 14న కరేడు చెరువు నుంచి రామాయపట్నం పోర్టుకు నీటిని తరలిస్తున్నట్లు మరొక జీఓ ఇచ్చారు. దాంతో కరేడు ప్రజల్లో ఆందోళన, భయం, మా భూములు పోతున్నాయని అభద్రతా భావం ఏర్పడిందని తెలిపారు. అదే ఉద్యమానికి దోహద పడిందని, దాంతో ఉద్యమానికి నాంది పడిందని తెలిపారు. ఆ తర్వాత గ్రామాలలో రైతు కూలీలతో అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, నిరసన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మానవహారాలు చేశామన్నారు. కందుకూరు ఆఫీస్ వద్ద, ఉలవపాడు తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాలు చేసి నిరసన తెలిపామన్నారు. స్థానిక శాసనసభ్యులకు, నెల్లూరు పార్లమెంటు సభ్యులకు కలిసి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. మీరు ఆందోళన పడొద్దు. కరేడుకు నష్టం జరగదన్నారు. రైతులకు న్యాయం చేస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పారన్నారు. అయినా కరేడు నిర్వాసితుల్లో ప్రభుత్వం పైన విశ్వాసం కోల్పోయారన్నారు. భూములు కోల్పోతాం, మా బతుకులు, మా భవిష్యత్తు పోతుంది అనే ఆందోళన రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఇదే ఉద్యమానికి ఊపిరి అయిందన్నారు. విజయవాడలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరిగింది. దాంట్లో రాజకీయాలకతీతంగా అందరూ ఇండో సోలార్ కు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో కరేడు ప్రజలకు అండగా ఉంటామన్నారు. మీరు ఉద్యమించండి అని ధైర్యాన్ని ఇచ్చారు. దాంతో జూన్ 29న జాతీయ రహదారిపై నిరసనకు పిలుపునిచ్చామన్నారు. ఈ నిరసనను ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కరేడు ప్రజలను భయభ్రాంతులను చేసి, ఉద్యమ నాయకులను ముందస్తు అరెస్టులు చేసినా ప్రజలను ఎవరో ఆపలేకపోయారన్నారు. జాతీయ రహదారిపై ఆందోళనకు స్వచ్ఛందంగా నాలుగు వేలపై చిలుకు హాజరయ్యారు. కరేడు మాదే.. భూమి మాదే.. ఇండో సోలార్ నువ్వు ఎవడు.. ఇక్కడ నుండి వెళ్లిపో... అని మహిళలు పెద్దఎత్తున నినదిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన భారీ గేట్లను ఛేదించుకొని జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. దాంతో ప్రభుత్వం దిగివచ్చి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ గ్రామసభ నిర్వహిస్తామన్నారు. మీ అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. మీ అభిప్రాయాలకు భిన్నంగా భూ సేకరణ జరగదని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించామన్నారు. రాస్తారోకోకు బిసివైఎం పార్టీ రాష్ట్ర నేత బోడె రామచంద్ర యాదవ్ ప్రవేశం ఉద్యమానికి ఊపిచ్చిందన్నారు. ముందస్తుగా సిపిఎం నాయకులను, నన్ను, ఏటి అవతలపాలెం నుండి 20 మందిని, అమాద్మీ, కాంగ్రెస్ నేతలను మొత్తం 26మందిని అరెస్టు చేయడంతో రైతుల్లో ప్రభుత్వ తీరుపై నిరసన పెరిగిందన్నారు. ప్రజలలో మా ఉద్యమ నాయకులను అరెస్టు చేయడం అన్యాయం అని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిందన్నారు. దీంతో ఉద్యమం రాష్ట్రవ్యాప్త స్వరూపం తీసుకుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని రైతులకు అండగా నిలిచారు. ఈనెల 2న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతల పర్యటన ఉద్యమానికి ప్రజలలో ప్రజా సమస్యల పైన నిత్యం పోరాడే వామపక్షాలు మనకు అండ ఉన్నాయని ధైర్యాన్ని ఇచ్చారన్నారు. గత నాలుగు రోజులుగా కార్మిక, వ్యవసాయ కూలీ, రైతు సంఘాల నాయకత్వ బృందం 40 మంది ఈ గ్రామంలో ఇంటింటా అర్జీలు రాసి తమ అభ్యంతరాలను గ్రామసభలో ఇచ్చేందుకు సన్నద్ధమయ్యారు. దాంతో ప్రభుత్వం 4న గ్రామసభ నిర్వహించింది. గ్రామసభలో సబ్ కలెక్టర్, భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ ఇద్దరూ పరిశ్రమలకు భూములు ఇస్తే, ఉద్యోగాలు వస్తాయి, మన ప్రాంతం అభివృద్ధి అవుతుందని ఎంత ఒప్పించి ఉపన్యాసం చెప్పిన ఎవరు వారి మాటలు వినలేదన్నారు. కరేడు నుండి సెంటు భూమి కూడా ఇవ్వమన్నారు. గో బ్యాక్ ఇండో సోల్ అని పెద్ద పెట్టున నినదించారు. రాజకీయాలకు అతీతంగా తమ అభిప్రాయాలను అందరూ స్వేచ్ఛగా చెప్పారు. అందరూ భూసేకరణను వ్యతిరేకించడంతో గ్రామసభ అనివార్యంగా ఇండో సోలార్ వ్యతిరేకంగా తీర్మానం చేయాల్సిన వచ్చిందన్నారు. ఇది ప్రజల విజయం. రైతు కూలీల విజయం. గ్రామసభ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. అమలు చేయనట్లయితే ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్నదని మిరియం శ్రీనివాసరావు పేర్కొన్నారు.



మిరియం శ్రీనివాసరావు



జివిబి కుమార్

**సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి, కుమార్**

ఇండో సోలార్ యజమానులు కరేడు గ్రామాన్ని ఇక్కడే ఉంచి, గ్రామ రెవెన్యూ భూమిని మొత్తాన్ని సేకరించాలని అనుకోవడం అవివేకమన్నారు. అందునా ఎస్‌సి, ఎస్‌టి కాలనీలైన కరేడు, రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేనుకుంట కాలనీలను, ఇళ్లను లేపేసి దళిత గిరిజనులను బయటకు పంపాలని నోటిఫికేషన్‌లో ప్రకటన చేయడంతో వారిలో ఆందోళన పెరిగిందని, అది ఉద్యమానికి శ్రీకారం అయిందని కుమార్ పేర్కొన్నారు. సిపిఎం, సిఐటియు అండతో ప్రతి ఇంటి నుండి గ్రామసభలో మేము వెళ్లం ఇక్కడే ఉంటాం. ఈ భూమి, ఈ ఇళ్లు మావే మేము ఎంతటి పోరాటానికైనా నిలబడతాం తగ్గేదే లేదనే సంకల్పం గిరిజనులలో ఉందన్నారు. అందుకనే సిపిఎం నేతలు ఆశ్రయించారు. మీరు తోడు ఉండండి. మీతో కలసి మేము పోరాడుతాం. సాధించుకుంటాం. అని గ్రూప్ మీటింగ్‌లు నిర్వహించారు. వినతి ఇచ్చారు. గ్రామసభలో తీర్మానం అయ్యేంత వరకు, మినిట్స్‌లో నోట్ అయ్యేంతవరకు అక్కడే ఉన్నారు. ప్రభుత్వ దుర్నీతిని సభలో ఎండ కట్టారు. నలుగురు గిరిజన మహిళలు సభలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడటమే ఇందుకు నిదర్శనం అన్నారు. గత నాలుగు రోజులుగా ఈ కాలనీల నుండి గ్రామంలోని రైతులు, గిరిజనులు, మత్స్యకారులు, మహిళలు, ఇంటింటికి వెళ్లి మాకు పోరాడే శక్తి ఉంది. మాకు వామపక్షాలు అండగా ఉన్నాయి. వాళ్లు ఉంటే ఏ ప్రభుత్వమైనా వెనక్కి తగ్గక తప్పదు. అని గ్రామం మొత్తం 40 మంది నాలుగు రోజులుగా దరఖాస్తులు రాయించి గ్రామ సభలో ఇప్పించారు. గ్రామసభ తీర్మానాన్ని అమలు చేసేంతవరకు న్యాయ పోరాటం చేస్తామని, నిర్వాసితులు కండగా సిపిఎం, సిఐటియు ఉంటుందని జివిబి కుమార్ పేర్కొన్నారు.



గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న 'మన్నేటి'

## సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా 'మన్నేటి'

**ప్రజాశక్తి-ఉదయగిరి**

టిడిపి మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా మన్నేటి వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం టిడిపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన సజావుగా నిర్వహించారు. అనంతరం టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా బాలసుబ్రమణ్యం, ముస్తాక్ హుస్సేన్ పేర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయని ఆ పార్టీ అనుబంధ సంఘ కమిటీలు తెలిపాయి. అదేవిధంగా పార్టీ తెలిపిన అనుబంధ సంఘాలు, డివిజన్ కమిటీలు, గ్రామ కమిటీల జాబితాలో పొందుపరిచారన్నారు. ముందుగా మన్నేటి వెంకట రెడ్డి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రమణ్యంను మర్యాద పూర్వకంగా కలిసి శాలవాలతో సన్మానం చేశారు. అందులో భాగంగా పలువురు టిడిపి నాయకులు కూటమి నేతలు మన్నేటి వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పై హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మంచినీటి బోరు ఏర్పాటు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు మండలం బట్టేపాడు ఎస్‌సి కాలనీలో జెడ్‌పి నిధులతో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ బోరును ఎంపిటిసి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ తూమాటి శశిధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టేపాడు గ్రామాభివృద్ధిలో భాగంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో నీటి కొరతను తీర్చేందుకు మంచినీటి బోరున ఏర్పాటు చేసినట్లు వివరించారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరు చిన్న చెంచయ్య, ఆర్ డబ్ల్యూయస్ ఏఈ బివి సుదర్శన్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బోరు ఏర్పాటుపై మంత్రి ఆనంకు, ఎంపిటిసి శశిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు

## సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

**ప్రజాశక్తి-ముత్తుకూరు**

9వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు తెలిపారు. శనివారం ముత్తుకూరు శ్రామిక భవనంలో సిఐటియు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గం మొత్తం పాల్గొని, సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు కృష్ణపట్నం క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ మండలంలోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఆటో, భ.ని.కా., అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ, లారీ, కాంట్రాక్ట్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈనెల 9 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఉదయం 10 గంటలకు ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం నుండి ముత్తుకూరు బజార్ సెంటర్ వరకు జరిగే సమ్మె ర్యాలీలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, రామయ్య, బెల్లంకొండ సురేష్, ప్రశాంత్ ప్రసాద్, ( రెడ్డి) బిల్లీ బాయ్, ఏడుకొండలు, డేగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

**ప్రజాశక్తి-వింజమూరు**

మండల కేంద్రమైన వింజమూరులో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. త్యాగానికి ప్రతీకగా ఈ మొహర్రం పండుగలను జరుపుకుంటారు. అందులో భాగంగానే శనివారం సాయంత్రం పీర్ల చావడి నుండి పీర్లను భారీ ఊరేగింపుగా పట్టణ పురవీధుల్లో ఘనంగా బ్యాండ్ మేళాలతో బాణాసంచాల కాల్చుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. వింజమూరులోని గంగ మెట్ట నుండి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు పీర్ల ఊరేగింపును నిర్వహించారు. ముస్లిం భక్తులు అందర పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## డి.ఆర్. జయంతి వేడుకలు

**ప్రజాశక్తి-కావలి**



విశ్వోదయ వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి 96వ జయంతి సందర్భంగా జవహర్ భారతి కళాశాల ఉద్యానవనంలోని జవహర్ స్క్వేర్‌లో డిఆర్ 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ రాయి మాల్యాద్రి ప్రసంగిచారు. డి.ఆర్. పెట్టిన వసతి గృహాల వల్లే ఎంతోమంది పేద, బడుగు వర్గాల వారు చదువుకో గలిగారని డి.ఆర్. కృషిని ఎవరూ మర్చిపోలేరని తెలియజేశారు. జవహర్ భారతిలో పనిచేసే కంటిన్జెన్సీ స్టాఫ్‌కు ఈ సందర్భంగా ఆదిలక్ష్మీ వినయ్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమం జవహర్ భారతీ అధ్యాపక సంఘం నిర్వహణలో జరిగింది.

## అంగన్‌వాడీల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 5వమహాసభలో సిఐటియు కావలి కార్యాలయంలో కె.సుభాషిణి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీలకు చాలా సమస్యలు ఉన్నాయని వేతనం తక్కువ పనిభారం ఎక్కువగా ఉందని, యాప్ ల ద్వారా పనిచేయటం చాలా కష్టంగా ఉందని, కనీస వేతనాలు అమలు గానీ సంక్షేమ పథకాలు ఇవ్వడం గానీ ప్రభుత్వం చేయటం లేదన్నారు. ప్రభుత్వ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ఉన్నందున సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఇది చాలా అన్యాయమని గౌరవ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడీలకు వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీల సమస్యలను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాకుండా కాలయాపన చేస్తూ ఉందన్నారు. ఈ పరిష్కారం కోసం పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, రఘురావమ్మ, విజయలత జ్యోతిలక్ష్మి ధనలక్ష్మి అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా పి.పెంచలయ్య సిఐటియు నుండి అధ్యక్షురాలిగా ఏ.జయంతికుమారి, ఉపాధ్యక్షులుగా రఘురావమ్మ, కె.సుభాషిణి, హెల్పర్ లక్ష్మి, ఎం.ప్రభావతిలు, ప్రధాన కార్యదర్శి కే రుక్మిణి, కార్యదర్శి కే విజయలత, సంయుక్త కార్యదర్శి టీ కళావతి, ఎన్ ధనలక్ష్మి, హెల్పర్ మణి, రాజేశ్వరి, హెల్పరు, కోశాధికారిగా కే.జ్యోతిలక్ష్మి, మొత్తం 19 కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.



ఎన్నికైన నూతన కమిటీ

## సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-కావలి**



ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి పాకం బుజ్జయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 129 డిపోలు, వర్క్ షాపులలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి ఎటువంటి పదోన్నతి లేకుండా చేశారని ఆర్‌టిసి ఉద్యోగుల పదోన్నతికి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులకు చెల్లించాల్సి గ్రాట్యుటీ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న బకాయిలు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఉన్నామని 4 డిఎలకు ఎటువంటి ఊసే లేదు ఆర్‌టిసిని గవర్నమెంట్ లో కలిపినతరువాత మాకు ఎటువంటి ఆర్థిక పరమైన సమస్యలు తీరక పోగా కనీసం కొత్త బస్సులు కొనడం కానీ చేయడం లేదని వెంటనే ఆర్‌టిసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జాయింట్ సెక్రటరీ యం.మాల్యాద్రి, కోశాధికారి వెంకటేశ్వర్లు, గ్యారేజ్ అధ్యక్షులు సత్యనందం, గ్యారేజ్ సెక్రెటరీ రాంబాబు తదితరులున్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి డాక్టరేట్

**ప్రజాశక్తి-సంగం** :



మండలం మర్రిపాడు జెడ్‌పి హైస్కూల్ హెడ్మాస్టర్ నరసింహమూర్తి తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్ పర్యవేక్షణలో సామాజిక శాస్త్ర విభాగంలో ప్రాణం నిలిపే ఆరోగ్య విద్య - అవయవదానం - నెల్లూరు జిల్లా స్థితిగతులు అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. దాంతో ఎస్‌వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి హెచ్ అప్పారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజమాణిక్యం ఆయనకి డాక్టరేట్ ప్రదానం చేశారు.

## పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'



ఆత్మకూరులో...

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి రూ.19 కోట్లు మంజూరయ్యాయని త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ద్వారా శంకుస్థాపన చేయించి పనులు ప్రారంభిస్తా మని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వీవర్స్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేస్తున్నాం వివరించారు. ప్రతిఇంట్లో ఆనంకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కార్యదక్షత అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళు తుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పద్మజా కుమారి, కమిషనర్ గంగా ప్రసాద్, కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మహిళా కార్యదర్శి పులిమీ శైలజా రెడ్డి, నాయకులు బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మధు 1వ వార్డు అధ్యక్షులు కోయి నరేష్, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



వింజమూరులో

**ప్రజాశక్తి-వింజమూరు** : ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో సైతం అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ వింజమూరు పట్టణంలోని పాత బస్టాండ్, వైశ్య బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతానికి సంబంధించిన బూతు కన్వీనర్లు ఓటర్ ఐడిని నమోదు చేసుకున్నారు. పట్టణవాసులు అపూర్వ స్వాగతం పలికి మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం మీరు ప్రజా సేవకులు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, పాముల పాటి మాల్యాద్రి, దాట్ల రమేష్ రెడ్డి, పెంచల రెడ్డి, ఎస్ కె మహబూబ్ బాషా, దాట్ల కృష్ణా రెడ్డి, నారాయణ, గంగపట్ల హజరత్, దుద్దు గుంట శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షు లు బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఎన్‌డిఎ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించే లక్ష్యంగా పనిచేస్తుందని ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక అధ్యక్షుడు నాయకులు కాపా వెంకట సుబ్బయ్య, దాసరి మధు సూదన రావు, చింతల ఈశ్వర్ రెడ్డి, ఎర్రంరెడ్డి సురేష్, చిన్న దేవరాయపల్లి ధనుంజయ, మునగాల వెంకట రమణ పాల్గొన్నారు.



దగదర్తిలో..

**ప్రజాశక్తి-దగదర్తి** : మండల పరిధిలోని వెలుపాడు తురుమెల్ల రామలింగాపురం పెద్దపుత్తేడు గ్రామాల్లో పాఠశాల పంచాయతీ కార్యాలయం శిలాఫలకాలను ఎంఎల్ఎ దగ్గుపాటి వెంకట కృష్ణారెడ్డి సుడిగాలి పర్యటన భాగంగా శనివారం ప్రారంభించారు. అనంతరం వెలుపాడు గ్రామంలో పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు 2000 ఎకరాలకు పైగా ఉన్నాయని వారు తెలిపారు. వెలుపాడు గ్రామంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా గతంలో 238 రైతులకు పట్టాలి ఇచ్చిన రాగాని ఈనాటికి భూమి చూపించలేదని తెలిపారు. ఎన్నికల సందర్భంలో గ్రామంలో పర్యటించినప్పుడు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడంతో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ భూమి చూపిస్తానని మాట ఇచ్చానని తెలిపారు. అధికారం వచ్చిన ఏడాదికే ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ భూమి చూపించినట్లు తెలిపారు. మిగిలి ఉన్న భూమి కూడా గ్రామంలో నివాసం ఉంటూ భూమి తీసుకోకుండా ఉన్న వారికి అసైన్డ్ కమిటీ పెట్టి మళ్లీ పట్టాల పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని వారు సూచించారు. అంతేగాక మండల రెవెన్యూ అధికారి తహశీల్దారును ఈ విషయంలో మెచ్చుకోక తప్పదన్నారు. వెంటనే భూమిని పంపిణీకి సిద్ధం చేయమని చెప్పగా రెవెన్యూ అధికారులు ఉరుకులు పరుకులు పెట్టించి శనివారం పంపిణీకి సిద్ధం చేశారని మిగతా గ్రామాల్లో కూడా ప్రభుత్వ భూమిని తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేదవాడికి పట్టా అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పమిడీ రవికుమార్ చౌదరి, ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు, మండల కన్వీనర్ హనుమంత రావు, జలదంకి శ్రీహరి, పులి సీనయ్య, తాళ్లూరి సుధాకర్ నాయుడు, వెలపాడు నాయకులు చల్లా శ్రీహరి, తహశీల్దార్ పి.కృష్ణ, ఎపిఎం లలిత, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, మండల సర్వే రబీనా బేగం, విఆర్ఒ గౌతం, సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.